Visit us @ http://epaper.suryaa.com



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

గురువారం, 10 అక్టోబర్ 2024
పేజిలు : 06

## జాన్కంపేట్‌లో నందనం దివాకర్ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు

ఎడపల్లి, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్



ఎడపల్లి మండలం జానకంపేట గ్రామంలో బిజెపి సభ్యత్వ నమోదును బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు భాస్కర్ ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుధవారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు గ్రామంలోని గడపగడపకు తిరుగుతూ, బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టి క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా బోధన్ కన్వీనర్ చిలుక ప్రవీణ్, బిజెపి నిజామాబాద్ మండల అధ్యక్షుడు సురేష్,ఎడపల్లి మండల ఉపాధ్యక్షులు పిట్ల రాము, బూత్ అధ్యక్షులు గుడాల అజయ్, దినేష్, లక్ష్మణ్, వర్షిత్, మనోజ్, రంజిత్, మహేష్, గంగా చరణ్, పృథ్విరాజ్ పాల్గొన్నారు.

# రుణాల పంపిణీలో లక్ష్యం చేరని బ్యాంకులు

## - జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో అదనపు కలెక్టర్

నిజామాబాద్, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్ : 2024-25 ఖరీఫ్ సీజన్ కు చి కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి గురించి బ్యాంకుల వారీగా అదనపు కలెక్టర్ సమీక్షించారు. రూ 2640 కోట్లు పంట రుణాలుగా అందించాలని లక్ష్యం కాగా, రూ. 1011.95 కోట్లు పంపిణీ చేసి 38.33 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందని, గడువు పూర్తయ్యేలోపు రైతులకు విరివిగా ఆర్థిక చేయూతను అందించి పూర్తి స్థాయిలో పంట రుణాల లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకర్లు అందరూ చొరవ చూపాలన్నారు. సమీకృత జిల్లా కార్యాలయంలోలో బుధవారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ మొదటి త్రైమాసిక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీలో రూ.1762.74 కోట్ల రుణ పంపిణీ లక్ష్యాన్ని అధిగమించాలని అన్నారు. గత 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఖరీఫ్ సీజన్ లో రూ. 2437 కోట్ల రుణాలకు గాను రూ. 1801.72 కోట్లు పంపిణీ చేసి 73.94 లక్ష్యాన్ని సాధించారని, రబీ సీజన్లో రూ.1625.20 కోట్లకు గాను రూ.1545.65 కోట్లు పంపిణీ చేసి 95.11 శాతం లక్ష్య సాధన జరిగిందని తెలిపారు. ఆయా రంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ పూర్తి స్థాయిలో లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం





వర్తింపజేసిన రుణమాఫీ ద్వారా అర్హులైన ప్రతి రైతు లబ్ది పొందేలా చూడాలన్నారు. వ్యవసాయ శాఖతో పాటు ఇతర పశు సంవర్థక, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర శాఖలతో సమన్వయము చేసు కుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్దిదారులకు సకాలంలో..

మిగతా.. 5 లో..

## ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి..

మోర్తాడ్, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్



ఎన్నికల సమయంలో ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, కాలయాపన చేయకుండా ప్రజలకు సంక్షేమ పథకాలు అందేవిదంగా చూడాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్ ఎల్ ఏ వేముల ప్రశాంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో.....

మిగతా.. 5 లో..

## సిఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేయకుంటే ఉద్యమం తప్పదు

నిజామాబాద్, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్



ఎస్సీ వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు అనుకూలంగా తెలంగాణ సీఎం వర్గీకరణ చేయకపోతే ఉద్యమం తప్పదని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు సరికెల పోశెట్టి హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ రాందేశములో తెలంగాణ మొదటి రాష్ట్రంగా ఉంటుందని ప్రకటించిన సీఎం మాట మార్చి డీఎస్సీ ఫలితాలు వెల్లడించారని అన్నారు.....

మిగతా.. 2 లో..

## రాజంపేట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

రాజంపేట, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్



రాజంపేట పోలీస్ స్టేషన్‌లో బుధవారం జిల్లా ఎస్పీ సింధు శర్మ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్ స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించారు. పోలీసులు చేస్తున్న విధులు, రికార్డుల నిర్వహణ పద్ధతులు తదితర అంశాలపై ఆమె సమీక్ష చేపట్టారు.తనిఖీ సందర్భంగా, ఎస్పీ సింధు శర్మ పోలీస్ అధికారులతో మాట్లాడారు. గ్రామాల్లో జరిగిన గత కొన్ని నెలల ఘోరణలు, చోరీలు, ఇతర నేరాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాత్రి సమయంలో పెట్రోలింగ్ విషయంలో మరింత శ్రద్ధ వహించాలని, అన్ని గ్రామాల్లో విస్తృతంగా పెట్రోలింగ్ నిర్వహించాలని స్పష్టం చేశారు. ఆమె మాట్లాడుతూ, గ్రామాల్లో భద్రతను కట్టుదిట్టం చేయడంలో పెట్రోలింగ్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని,పోలీసుల చొరవతో ప్రజల్లో భద్రతా నమ్మకం పెరిగే అవకాశం ఉందని అన్నారు.

మిగతా.. 2 లో..

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను సన్మానించిన పట్టణ నాయకులు

బిక్కనూర్, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఎన్నికైన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డిని బుధవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలోని...

మిగతా.. 2 లో..

# రాజంపేట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

**(మొదటిపేజీ తరువాయి..)**

**సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి..**

ఎస్పీ సింధు శర్మ గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టారు. నేరాల నివారణలో సీసీ కెమెరాలు కీలకంగా మారతాయని, వాటి ద్వారా గ్రామాల్లో జరిగే కార్యకలాపాలను కంట్రోల్ చేయవచ్చని అన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంలో ప్రజల సహకారం ఎంతగానో అవసరమని, ప్రతి గ్రామంలోనూ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు. "గ్రామాల్లో దొంగతనాలు, ఇతర నేరాల నివారణలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. ఈ టెక్నాలజీని ప్రజల భద్రత కోసం వాడుకోవాలి. ప్రతి గ్రామంలో ప్రధాన వీధులు, పెద్ద పెద్ద ప్రాంతాలు సీసీ కెమెరాల కంట్రోల్‌లో ఉంటే, నేరాలు తగ్గుతాయి. నేరస్తులను త్వరగా పట్టుకునే అవకాశం ఉంటుంది" అని సింధు శర్మ అన్నారు.

**మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి..**

మహిళల భద్రతపై కూడా ఎస్పీ సింధు శర్మ ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేశారు. "మహిళలు రాత్రివేళల్లో బయటికి వెళ్లినప్పుడు వారు భద్రంగా ఉండేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. పెట్రోలింగ్ సమయంలో మహిళల భద్రతపై పోలీస్ అధికారులు మరింత శ్రద్ధ వహించాలని" అన్నారు. మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మహిళల హక్కులను రక్షించాలని సూచించారు.

**పోలీస్ స్టేషన్ సిబ్బందిని ప్రోత్సహించిన ఎస్పీ..**

ఎస్పీ సింధు శర్మ తనిఖీ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బందిని ప్రోత్సహించారు. విధుల్లో ఉన్న అధికారులను సమర్థంగా విధులు నిర్వహిస్తున్నారని అభినందించారు. విధులు నిర్వహించడంలో ఉండే సవాళ్ళను అర్థం చేసుకోవాలని, ప్రజలకు న్యాయం చేయడంలో ఎల్లప్పుడూ నైతిక విలువలు పాటించాలని తెలిపారు. "మీరు సమాజానికి ఒక రక్షకులుగా ఉంటారు. ప్రజలు నమ్మకం ఉంచేలా విధులు నిర్వహించాలి" అని అన్నారు. ఇంకా, మహిళా పోలీస్ సిబ్బందిని ప్రోత్సహిస్తూ, విధుల్లో ఉన్నప్పుడు వారు ఎదుర్కొనే సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి పోలీస్ శాఖ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని ఆమె తెలిపారు. "మహిళా సిబ్బంది ప్రత్యేకమైన బాధ్యతలు నిర్వహిస్తారు. వారి భద్రత, సమర్థత విషయంలో ఎలాంటి మినహాయింపు ఉండకూడదు" అని ఎస్పీ స్పష్టం చేశారు. కరెన్స్ పరిశీలనలో భాగంగా, ఎస్పీ ప్రతి రికార్డును, ఫైల్స్‌ను విపులంగా పరిశీలించారు. కేసుల విచారణ ప్రగతి, పెండింగ్ కేసులపై స్పష్టత తీసుకున్నారు. "ప్రతి కేసును త్వరగా పరిష్కరించడమే మాకు లక్ష్యం. ప్రజలకు న్యాయం చేయడానికి, తమ సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి ప్రాధాన్యం ఇవ్వాలి" అని అన్నారు.

**దొంగతనాల నివారణలో చర్యలు..**

తనిఖీ సమయంలో ఎస్పీ సింధు శర్మ గ్రామాల్లో ఇటీవల చోటుచేసుకున్న చోరీలు, దొంగతనాలపై పోలీసులతో మాట్లాడారు. ఈ విషయంలో మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, నేరస్తులను త్వరగా పట్టుకోవడానికి ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. "దొంగతనాలను నివారించడానికి ప్రజలతో సానుకూల సంబంధాలు ఏర్పరుచుకోవాలి. ప్రతి గ్రామంలో పోలీస్ అధికారులు చొరవతో ప్రజలకు భద్రతా విషయంలో నమ్మకం కల్పించాలి" అని సింధు శర్మ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ సింధు శర్మ పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. రాత్రి పెట్రోలింగ్‌ను మరింత విస్తృతంగా చేపట్టాలని, అనుమానాస్పద వ్యక్తులపై దృష్టి పెట్టాలని సూచించారు. సీసీ కెమెరాలు, పోలీస్ పికెట్లను వాడుకోవడంలో జాప్యం చేయకూడదని, ప్రతి గ్రామంలో సమర్థంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి డి.ఎస్.పి నాగేశ్వరరావు సిఐ సంపత్ ఎస్ఐ పుష్పరాజు సిబ్బంది పాల్గొన్నారు..

# చిన్నారులకు పోషక లోపం లేకుండా జాగ్రత్తలు పాటించాలి

**బిక్కనూర్, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్**



ఐదు సంవత్సరాల లోపు చిన్నారులలో పోషక లోపం లేకుండా జాగ్రత్తలు పాటించాలని, ఆర్ బి ఎస్ కె బృంద సభ్యులు డాక్టర్ మనోజ్ సూచించారు. మండలంలోని పెద్ద మల్లారెడ్డి ఆరోగ్య ఉప కేంద్రంలో బుధవారం ఐదు సంవత్సరాలలోపు చిన్నారుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోషక లోపంతో బాధపడుతున్న 22 మంది చిన్నారులకు మందులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్నారులలో పోషక లోపం తలెత్తితే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయని, తల్లిదండ్రులు చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సాధన, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఫార్మసిస్టు యాదగౌడ్, ఆరోగ్య సిబ్బంది హేమలత,ఆశా కార్యకర్తలు ఈశ్వరి, మౌనిక, ఎల్లవ్వ, లక్ష్మి, కళావతి, అంగన్వాడీ టీచర్లు సబిత, రాజమణి, రాణి, జ్యోతి, విజయలక్ష్మి, శ్యామల చిన్నారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను సన్మానించిన పట్టణ నాయకులు

**(మొదటిపేజీ తరువాయి..)**

మద్ది చంద్రకాంత్ రెడ్డి స్వగృహంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకుడు ద్యాగాల కిరణ్ మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన మద్ది చంద్రకాంత్ రెడ్డికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవిని కేటాయించేందుకు సహకరించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. మద్ది చంద్రకాంత్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగం సుధాకర్, బాలరాజు, సురేష్, పంచాక్షరి, రవీందర్, ప్రసాద్, రమేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు


# సిఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేయకుంటే ఉద్యమం తప్పదు

**(మొదటిపేజీ తరువాయి..)**

బుధవారం సిఎం తీరుకు నిరసనగా ఎంఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో నల్ల జెండాల ప్రదర్శన చేపట్టారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా పోశెట్టి మాట్లాడుతూ మాదిగలకు డీఎస్సీ ఫలితాల ద్వారా అన్యాయం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాలుగా రాజీలేని పోరాటం చేస్తున్నామని, ఆగష్టు 1న సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణను అమలు చేసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని చారిత్రాత్మక తీర్పును ఇచ్చిందన్నారు. తీర్పు వచ్చిన అర్ధ గంటలోనే అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని ,దేశంలో వర్గీకరణను అమలు చేసే తొలి రాష్ట్రంగా తెలంగాణ ఉంటుందని హామీని ఇచ్చారని తెలిపారు. ప్రతి నోటిఫికేషన్ లో ఎస్సీ వర్గీకరణ అమలు జరిగేలా చూస్తామని, అందుకు అవసరమైతే ఆర్డినెన్సు తీసుకువస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రకటించారు. ఇప్పటికే రెండు నెలలు గడిచినా ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురాలేదని, సిఎం ఇచ్చిన మాట మరచిపోయి డి ఎస్ సి ద్వారా 11062 ఉద్యోగాలను భర్తీ చేస్తూ మాదిగలకు ఘోరమైన అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. డిసెంబర్ లోగా లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారని, ఎస్సీ వర్గీకరణ లేకుండా లక్ష ఉద్యోగాలు భర్తీ అయితే మాదిగ జాతికి తీరని నష్టం జరుగుతుందని అన్నారు. న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి అన్యాయం చేయడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే వేగవంతంగా ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చేంత వరకు ఉద్యోగ నియామకాలు పూర్తిగా నిలిపివేయాలని కోరారు. నిరసన ప్రదర్శన మాదిగల ఆవేదనతోనే మొదలైందని, భవిష్యత్తులో నిరసన ఆవేశానికి లోనుకాకుండా చూసే బాధ్యత సీఎం రేవంత్ రెడ్డి మీద ఉందని పోశెట్టి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా నాయకులు మైలారం బాలు మాదిగ, యమున, సత్తెక్క, సావిత్రి, పద్మ, భూమన్న, రాజేష్, ప్రవీణ్, మారుతి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల అందజేత

**రెంజల్, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్**



చెక్కులను అందజేస్తున్న దృశ్యం

నిరుపేద కుటుంబాలలోని ఆడపడుచులకు ఆర్థికంగా ఆదుకునేందుకై కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించడం జరిగిందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ అన్నారు. బుధవారం రెంజల్ తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు తాహసిల్దార్ శ్రవణ్ కుమార్ తో కలిసి చెక్కులను అందజేశారు.ఆడపడుచులకు కుటుంబ భారం కాకూడదని ఉద్దేశంతో, ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి చెక్కులను అందిస్తూ ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ప్రజలకు రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేయడం జరుగుతుందన్నారు. చెక్కుల అందజేత కార్యక్రమంలో డైరెక్టర్ కుర్మే శ్రీనివాస్, కాంగ్రెస్ కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంఎల్ రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిబాబా గౌడ్, సాయ రెడ్డి, జావీదొద్దీన్, రాములు, గంగా కృష్ణ,మోహన్, రవి, కార్తీక్, కిరణ్, శివ, పుర్కాన్, సాయినాథ్, అలీమ్, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## సరస్వతి దేవికి పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, సొసైటీ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్..!

**ఎల్లారెడ్డి, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని డైలీ మార్కెట్ లో ఏర్పాటు చేసిన ఆరె కటికే దుర్గామాత మండపం వద్ద బుధవారం ఏడవ రోజు దుర్గామాత సరస్వతి దేవి గా భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ మండపంలోని సరస్వతి దేవి రూపం లో వున్న అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వీరికి మండపం నిర్వాహకులు రాజేష్,గజానంద్, సందీప్ లు శాలువాతో సన్మానించారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటుచేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నీలకంఠం, నాయకులను నునుగొండ శ్రీనివాస్, గాదెతిరుపతి, సంఘని పోచయ్య, కటికే రాజేష్, మున్సిపల్ ఏఈ వినోద్, నిర్వాహకులు. వినోద్, రాజు, గజానంద్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి లోహైమాస్ లైట్లకు మరమ్మత్తులు..! - పురపాలక అధ్యక్షుడు పద్మ శ్రీకాంత్...!

**ఎల్లారెడ్డి, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్**



ఎల్లారెడ్డి పట్టణంలోని ఫైర్ స్టేషన్, పోలీస్ స్టేషన్, గాంధీ చౌక్ ,డైలీ మార్కెట్ ,పెద్ద మజీద్, మున్సిపల్ కార్యాలయం, అంబేద్కర్ చౌరస్తా తదితర ప్రాంతాలలో వున్న హైమాస్ లైట్లకు బుధ వారం మరమ్మతులు చేయించడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ తెలిపారు ,ఆయన మాట్లాడుతూ. తాను పదవి చేపట్టిన ఐదు రోజుల్లోనే హైమాస్ లైట్లను పరిశీలించి వాటికి మరమ్మతులు చేయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, కౌన్సిలర్లు నీలకంఠం,కాంగ్రెస్ నాయకులు నూనుగొండ శ్రీనివాస్ ,విద్యాసాగర్ , గాదె తిరుపతి , సంఘని పోచయ్య తదితరులున్నారు .

## మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత వెంకట్ రామ్ రెడ్డి కి సన్మానం..!

**ఎల్లారెడ్డి, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్**



ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మా రెడ్డి రజిత వెంకట్రామారెడ్డి లను మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ కౌన్సిలర్లతో కలిసి బుధ వారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ను కలిసి శాలువా పూలమాలతో సన్మానించారుఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, కౌన్సిలర్లు నీలకంఠం, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, విద్యాసాగర్, తిరుపతి, పోచయ్య తదితరులున్నారు

## దుర్గమ్మ ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలి

**బిక్కనూర్, అక్టోబర్ 09 సూర్య మేజర్ న్యూస్**



దుర్గమ్మ ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని, పట్టణ మాజీ సర్పంచ్ తునికి వేణు అన్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని స్థానిక గాంధీ చౌక్ వద్ద ప్రతిష్టించిన దేవి విగ్రహం వద్ద తునికి వేణు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక అంగడి బజార్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ సర్పంచులు మహిపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, మాజీ ఉ పసర్పంచ్ లు అందె దయాకర్ రెడ్డి, బోధ నరేష్, సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, మాజీ వైస్ ఎంపీపీ తాటిపాముల లింబాద్రి, మాజీ ఎంపీటీసీ సరస్వతి ప్రభాకర్, నాయకులు జనార్దన్ రెడ్డి, ఉప్పరి సాయిలు, రవి, న్యాయవాది లింగాల రాజబాబు గౌడ్, అఖిలపక్ష నాయకులు, పట్టణ ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పలు వార్డులలో బోర్ మోటర్లు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ శ్రీకాంత్...!

**ఎల్లారెడ్డి, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్**



ఎల్లారెడ్డి పట్టణంలోని రెండవ ,మూడవ వార్డులలో నూతనంగా వేసిన బోర్లలో మోటర్లు బిగించి కాలనీవాసులకు ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు నీటి వసతి కల్పించినట్లు మున్సిపల్ చైర్మన్ శ్రీకాంత్ తెలిపారు మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారుఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నీలకంఠం, కాంగ్రెస్ నాయకులు విద్యాసాగర్, రఫీక్, సాయిలు, శ్రీనివాస్, పోచయ్య, తిరుపతి, కాంగ్రెస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ ఇంతియాజ్ ,ఏఈ వినోద్ తదితరులు ఉన్నారు

## పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గంగాధర్, రాణి

**ఆర్మూర్ ప్రతినిధి, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్**





ఉపాధ్యాయ సంఘం పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏ గంగాధర్, రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలుగా పి రాణి లు ఎన్నికయ్యారు. ఈనెల 7 8 తేదీలలో హైదరాబాదులో జరిగిన 35 వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలలో రాష్ట్రస్థాయి పదవులకు ఎంపిక చేశారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలోని జక్రాన్ పల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గంగాధర్ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తుండగా, రాణి పిఈటి గా కొనసాగుతున్నారు. రాష్ట్రస్థాయి పదవులకు ఎంపికైన గంగాధర్, రాణి లు మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని మమ్ము చేయకుండా సద్వినియోగం చేసుకుంటామని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, తదితరులు అభినందనలు తెలియజేశారు.

## బతుకమ్మ వేడుకలను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలి - లింగంపేట్ ఎంపీడీవో నరేష్

**లింగంపేట్, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్**



సద్దుల బతుకమ్మ వేడుకలను ఆనందోత్సవాల మధ్య నిర్వహించాలని బుధవారం లింగంపేట్ ఎంపీడీవో నరేష్ అన్నారు.లింగంపేట్ మండల కేంద్రంలో నేడు సద్దుల బతుకమ్మ పురస్కరించుకొని స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి కొడవలకు తావివ్వకుండా బతుకమ్మ సంబరాలు జరుపు కోవాలన్నారు.బతుకమ్మ నిమజ్జన కోసం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఈద్గ వరకు,పెట్రోల్ బంకునుండి పెద్దవాగు గుర్రమడుగు వరకు స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేశామని తెలిపారు.వీరి వెంట ఈవో శ్రవణ్ కుమార్ గ్రామపంచాయతీ సిబ్బంది బట్టు సాయిలు, మునీర్, ఆజాం, ఫసి, శివ, నర్సింలు, అరుణ్, సునీల్ ఉన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పును అమలుపరచాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన ప్రదర్శన...!

**ఎల్లారెడ్డి, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్**



సుప్రీంకోర్టు తీర్పు అమలుపరచాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కంచి పద్మారావు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన ప్రదర్శన నిర్వహించి కలెక్టర్కు వినతి పత్రాన్ని అందజేశారు అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కంటి పద్మారావు మాట్లాడుతూ కామారెడ్డి లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలతో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా నినాదాలు చేస్తూ కలెక్టరేట్ చేరుకున్నారు అక్కడ ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు ప్లే కార్డులు పట్టుకుని ప్రదర్శనచేశారు అనంతరం జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందించారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు, ఎస్సీ వర్గీకరణ జరపకుండా జాప్యం చేస్తున్నందుకు నిరసన ప్రదర్శన చేస్తున్నామని వారన్నారు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆగస్టు 1న రాష్ట్రాల పరిధిలో ఎస్సీ వర్గీకరణ చేయవచ్చునని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు, కానీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పును విశ్వసించక ఉద్యోగా నియమాకాలు జరుపుతున్నందున ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టరేట్లో ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశాలు ఇవ్వడంతో ఈ నిరసన ప్రదర్శనలు చేపట్టామని తెలియజేశారు ఇప్పటికైనా మాదిగ ఉప కులాలలకు న్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాం..! లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని తెలిపారు ఈ నిరసన కార్యక్రమంలో కంటి పద్మారావు మాదిగ ఎల్లారెడ్డి మండలానికి చెందిన రామకృష్ణయ్య , మర్లు సాయిబాబా, తదితర మహిళా నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు

# ఏడవ రోజు సరస్వతి దేవి రూపాలంకరణ

**బిక్కనూర్, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్**



ఏడవ రోజు దేవిశరన్న నవరాత్రులు ప్రారంభమై నాటి నుండి దుర్గాదేవిని వివిధ రూపాలలో కొలుస్తూ బుధవారం సరస్వతి దేవతగా అలంకరణ చేపట్టారు. రెంజల్ మండల కేంద్రంలో దుర్గాదేవి విగ్రహ ప్రతిష్టాపన చేపట్టిన రోజు నుండి అమ్మవారిని వివిధ రూపాలలో కొలుస్తూ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. సరస్వతి దేవి రూపానంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం మరియు రంగుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు భగవద్గీత, రామాయణం, శివపురాణం వాటిపై క్విజ్ పోటీలను నిర్వహించారు. అమ్మవారికి ఉదయం- సాయంత్రం వేళలో పూజ కార్యక్రమాలు నిర్వహిస్తూ, నైవేద్యాలను సమర్పిస్తూ ఘనంగా కొలుస్తున్నారు. అమ్మవారి మాలధారణ చేసినటువంటి స్వాములు ప్రతిరోజూ వివిధ రూపాలలో కార్యక్రమాలను చేపడుతున్నారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ దేవాలయ కమిటీ చైర్మన్ రంజిత్, కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, మాలధారణ స్వాములు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాఘవ పల్లి లో ఉపాధి హామీ పనులను పరిశీలించిన కేంద్ర బృందం

**నాగిరెడ్డి పేట్, అక్టోబర్ 08, సూర్య మేజర్ న్యూస్**



నాగిరెడ్డి పేట్ మండలంలోని రాఘవపల్లి గ్రామంలో ఉపాధి హామీ ద్వారా చేపట్టిన పనులను జల్ శక్తి అభియాన్ కేంద్ర బృందం అధికారులు బుదవారం పరిశీలించారు. రాఘవపల్లి గ్రామంలో ఉపాధి హామి ద్వారా చేపట్టిన పనులను జల్ శక్తి అభియాన్ కేంద్ర బృధం నోడల్ అధికారి, డిప్యూటీ సెక్రటరీ (ఐసి అండ్ జీ 20 ) మినిస్ట్రీ అఫ్ సెక్రెటరీ బెంజమిన్ కరుణాకరణ్ పరిశీలించారు. గ్రామంలో ఉపాధి హామీ ద్వారా చేసిన పనులు ఇంకుడు గుంత, చెరువుల పూడికతీత, ఊట కుంటలో పూడిక తీత పనులు ఆయన పరిశీలించారు. గ్రామంలో చేపట్టిన ఉపాధి హామీ పనుల వివరాలను ఆయన స్థానిక ఎంపీడీవో ప్రభాకర్ చారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ డీఏ పీడీ సురేందర్, ఎంపీడీవో ప్రభాకర్ చారి, ఏపీవో సాయిలు, టెక్నికల్ అసిస్టెంట్ , కంప్యూటర్ ఆపరేటర్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామి ఫీల్డ్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు

# జప్తి జానకంపల్లి దుర్గామాత మండపం వద్ద గణపతి హెూమం


**నాగిరెడ్డిపేట్, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్**




నాగిరెడ్డిపేట మండలంలోని జప్తి జానకంపల్లి గ్రామంలో బుధవారం దుర్గామాత మండపం వద్ద గ్రామ పురోహితులు వేద పండితులు శివ కుమార్ శర్మ వేదమంత్రాలతో ఇపతి హెూమము పుణ్యాహవాచనము, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు మాట్లాడుతూ..గ్రామం సుభిక్షంగా ఉండాలని,పాడిపంట, పిల్లాపాపలు చల్లగా ఉండాలని ప్రతి సంవత్సరం అమ్మవారిని నిలుపుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలోమాల ధారణ భక్తులు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుని సన్మానించిన గ్రామస్తులు

**రెంజల్, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని సాటాపూర్ గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు అయినటువంటి గోవర్ధన్ ను గ్రామ తాజా మాజీ సర్పంచ్ వికార్ పాషా ఘనంగా సన్మానం చేపట్టారు. పిఆర్టియు రాష్ట్ర అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎంపిక కావడంతో పూలమాల శాలువతో ఘనంగా గ్రామ-స్తులు సన్మానం చేపట్టారు. సాలూర మండలంలోని హున్స ప్రైమరీ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ ఉపాధ్యాయ వృత్తికి ఎంతో న్యాయం చేస్తూ ఉండడంతో ఆయనకు పిఆర్టియు గుర్తించి రాష్ట్రంలో అధికారం ఇవ్వటం సంతోషకరమన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ హైమద్, గ్రామస్తులు భూమేష్, సురేష్, మధు, ఇమ్రాన్ అర్జున్, సురేష్, సంతోష్, మారుతి, నరేష్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**భీమ్‌గల్, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్**



భీమ్‌గల్ మండలం ముచ్కూర్ గ్రామానికి చెందిన ఏనుగందుల సాయవ్వ పక్షవాతంతొ బాధపడుతూ తీవ్రమైన అనారోగ్యానికి గురై మంచానికి పరిమితమైంది. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ చలించిపోయి మానవత హృదయంతో 5000 రూ-పాయల ఆర్థిక సహాయాన్ని పంపారు. ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వారి కుటుంబానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు బురెడ్డి సంతోషం ,గట్టు మురారి,కొరడి లింబాద్రి, సొసైటీ వైస్ చైర్మన్ గంగారెడ్డి, పల్లె లింబాన్న, మంద భూమేష్,జోరిగే ప్రశాంత్, గంగయ్య, కాలనీ మహిళలు పాల్గొన్నారు..

## శ్రీ సరస్వతి దేవి అవతారంలో దర్శనం..

**భీమ్‌గల్, అక్టోబర్ 09 ,సూర్య మేజర్ న్యూస్**



భీమ్‌గల్ పట్టణంలోని అయ్యప్పనగర్ కాలనిలో దేవి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారు శ్రీ సరస్వతి దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చకులు నంబి మహేష్ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు నిర్వహించడం జరిగింది. ఉదయం అమ్మవారికి అభిషేకం, నైవేద్యం సమర్పించారు. అభిషేక పూజలో దంపతులు పాల్గొని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ గావించారు. సాయంత్రం సాయంకాల పూజలు జరిపారు. అమ్మవారి వద్ద భజన కార్యక్రమం, కోలాటం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అయ్యప్పనగర్ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

## కిచ్చన్న పేట దుర్గామాత మండపం వద్ద ఘనంగా కుంకుమార్చన

**నాగిరెడ్డి పేట్, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్**



నాగిరెడ్డి పేట్ మండలంలోని కిచ్చన్నపేట గ్రామంలో దుర్గామాత మండపం వద్ద బుధవారం వేద పండితులు అభిలాష్ శర్మ ఆధ్వర్యంలో గ్రామస్థులు, భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. సప్తశతి చండీయాగము అంగరంగ వైభవంగా నిర్వహించారు. కుంకుమార్చన కార్యక్రమంలో కిచ్చన్నపేట, అక్కంపల్లి గ్రామానికి చెందిన మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు,నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## నాగన్న మెట్ల బావిని సందర్శించిన కేంద్ర బృందం

**లింగంపేట్, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్**



నాగన్న మెట్ల బావి అద్భుతంగా కట్టడం అని కేంద్ర కేంద్ర బృందం సభ్యులు బెంజిమెన్,కరుణాకరన్ అన్నారు.బుధవారం లింగంపేట్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో ఉన్న మెట్ల బావిని వారు సందర్శించారు.పురాతన కట్టడాలను పునర్నిర్మించడం చాలా గొప్ప విషయం అని పేర్కొన్నారు.మెట్ల బావిని పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దాలని మండల అధికారులకు సూచిస్తూ వారిని అభినందించారు.కేంద్ర బృందానికి మండల ప్రత్యేక అధికారి సురేందర్ ఎంపీడీవో నరేష్ పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. వీరి వెంట ఎంపీవో మలహరి, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్,ఐకెపిసిసి గంగరాజు ఉపాధి హామీ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది బట్టు సాయిలు,మునీర్,ఆజాం,అరుణ్,సునీల్, ఫణి,శివ,నరసింహులు ఉన్నారు.

## రాజంపేట మండలంలో కేంద్ర జల శక్తి అభియాన్ బృందం

**రాజంపేట, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్**





రాజంపేట మండలంలో పర్యటించడం జరిగింది. భూగర్భ జలాల అభివృద్ధి కొరకు చేపట్టిన పనులను పరిశీలించడానికి, శ్రీ అధర్వ శ్రీకృష్ణ పవర్ సైంటిస్ట్, కేంద్ర భూగర్భ జలాల శాఖ నుండి వచ్చిన బృందం, మండలంలోని వివిధ ప్రదేశాలను సందర్శించారు. మొదటగా, ఆరుగొండ ప్రాంతంలో ఉన్న స్ప్రింగ్ సోలార్ పవర్ యూనిట్ వద్ద ఉన్న గల్లీ ప్లగ్ మరియు ఫాం పాండ్‌ను పరిశీలించారు. ఇది భూగర్భ జలాల భద్రత కోసం చేపట్టిన ముఖ్యమైన ప్రాజెక్టుగా ఉంది. అపై, ఆరెపల్లి గ్రామపంచాయతీలోని ఫామ్ పాండ్‌ను కూడా పరిశీలించి, మండలంలో చేపడుతున్న భూగర్భ జలాల అభివృద్ధి పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా, శ్రీ అధర్వ శ్రీకృష్ణ గారు మండలంలో భూగర్భ జలాల అభివృద్ధి కోసం చేపడుతున్న పనుల గురించి అభినందనలు తెలిపారు. వారు అందించిన సమాచారంలో భూగర్భ జలాలను సంరక్షించడం, క్రమంగా వాటి ప్రమాణాన్ని మెరుగుపరచడం, మరియు భవిష్యత్ తరం కోసం నీటి వనరులను భద్రం చేయడం ముఖ్యమైన లక్ష్యాలుగా ఉన్నాయన్నారు. మండలంలో కొనసాగుతున్న ప్రాజెక్టులు సమర్థంగా ఉన్నాయని, పర్యవేక్షణను క్రమం తప్పకుండా కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ అధికారులు పాల్గొన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ఎం. సురేందర్, జిల్లా భూగర్భ జలాల శాఖ అధికారి సతీష్ యాదవ్, డి ఆర్ డి ఎ ఫైనాన్స్ మేనేజర్ రామ్ నారాయణ, ఎంపీడీవో రాజేశం, ఎంపీవో, ఏపీవో, టి.ఏ.లు, ఎఫ్.ఏ.లు, పంచాయతీ సెక్రటరీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు కూడా భూగర్భ జలాల అభివృద్ధి ప్రాజెక్టులపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. రాజంపేట మండలంలోని అరిగొండ ప్రాజెక్టు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ప్రాజెక్టు ద్వారా భూగర్భ జలాలను సరిగ్గా ఉపయోగించుకోవడానికి, వాటి నిల్వను మెరుగుపరచడానికి ప్రణాళికలు రూపొందించబడినాయి. స్ప్రింగ్ సోలార్ పవర్ యూనిట్ సాంకేతికతను సరిగా వినియోగించుకోవడం వల్ల, విద్యుత్ మరియు నీటి వనరులు రెండూ సమర్థవంతంగా వినియోగించబడి, భూగర్భ జలాల మెరుగుదలకు సహాయపడుతుంది. గల్లీ ప్లగ్ మరియు ఫాం పాండ్ వంటి పద్ధతుల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేయడం, భూగర్భ జలాలను పునరుత్పత్తి చేయడం సాధ్యమవుతోంది. ఆరెపల్లి గ్రామంలో ఉన్న ఫాం పాండ్ ప్రాజెక్టు ద్వారా, మండలంలోని రైతులు మరియు ప్రజలు త్రాగునీటి అవసరాలను తీర్చుకుంటున్నారు. ఈ పద్ధతి ద్వారా భూగర్భ జలాలు మరింతగా పెరుగుతాయని, భవిష్యత్‌లో నీటి కొరత సమస్యలను అధిగమించవచ్చని అధికారులు తెలిపారు. కేంద్ర జల శక్తి అభియాన్ ప్రాజెక్టు క్రింద, భూగర్భ జలాలను పునరుద్ధరించడం, వాటి నిల్వను పెంచడం, నీటి వనరులను వినియోగించుకోవడం వంటి ప్రధాన కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. ఇలాంటి పథకాలు నీటి సంక్షోభాలను అధిగమించడానికి, గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల అభివృద్ధి కోసం ముఖ్యమైన పునాదిగా నిలుస్తాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రజల్లో నీటి వనరుల పరిరక్షణపై అవగాహన పెంచేందుకు కూడా దోహదపడింది.

## రుణాల పంపిణీలో లక్ష్యం చేరని బ్యాంకులు

**- జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో అదనపు కలెక్టర్**

**(మొదటిపేజీ తరువాయి..)** రుణాలు అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలని హితవు పలికారు. తదుపరి సమావేశం నాటికి పరిస్థితిలో స్పష్టమైన మార్పు కనిపించాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని, సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దని సూచించారు. వీధి వ్యాపారులకు విరివిగా ముద్ర రుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత యువతకు స్వయం ఉపాధి కోర్సుల్లో అందిస్తున్న శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు యూనిట్ల స్థాపన కోసం రుణాలు అందించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో ఆర్.బి.ఐ ఏజీఎం పృథ్వీ, డీఆర్డీఓ సాయాగౌడ్, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ అశోక్ చవాన్, నాబార్డు ఏజీఎం ప్రవీణ్ కుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**(మొదటిపేజీ తరువాయి..)** బుధవారం లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. మండలం పరిధి వివిధ గ్రామాలకు సంబంధించిన షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి పథకం క్రింద 72 చెక్కులను లబ్ధిదారులకు చేతుల మీదుగా అందజేశారు. ఏర్పాటు చేసిన సభ వేదిక నుండి మాట్లాడుతూ.. ప్రభుత్వం కల్యాణలక్ష్మి చెక్కులతో పాటు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం తులం బంగారం కూడా అందజేయాలని అన్నారు. ఈ వాగ్దానం స్వయన ప్రభుత్వమే చేసింది కాబట్టి అట్టి హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఒక ఆడపిల్ల పెళ్లి చేయాలంటే పేదవారికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తోందన్నారు. లేదంటే అప్పులు చేయాల్సివస్తోందన్నారు. అందుకోసం ప్రభుత్వం చొరవ చూపి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాలని కోరారు. వెంటనే వేదిక వద్ద ఉన్న కాంగ్రెస్ నాయకులు జోక్యం చేసుకొని బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హామీల్లో దళితులకు 3 ఎకరాల భూమి, దళిత బంధు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చి మాట్లాడాలని అన్నారు. ఇరువురి వాదనలు పెరగడం తో గొడవకు దారితీసింది. అంతేగాకుండా దసరా పండగ సందర్భంగా బతుకమ్మ చీరల పంపిణి సకాలంలో చేయాలని ప్రశాంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలకు పునుకొంటామన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్ ఆర్ ఓ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మహిపాల్, నవీద్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముత్యాల రాములు,మండల నాయకులు లడ్డు గంగాధర్, గిర్మాజీ గోపి, బి ఆర్ ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూదం, చిత్తు బొత్తు ఆడి జీవితాలు నాశనం చేసుకోవద్దు

## - లింగంపేట ఎస్సై అరుణ్

**లింగంపేట్, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్**



జూదం చిత్తు బొత్తు ఆడి జీవితాలు నాశనం చేసుకోవద్దని లింగంపేట్ ఎస్సై అరుణ్ అన్నారు.బుధవారం లింగంపేట్ మండలంలోని శెట్పల్లి సంగారెడ్డి గ్రామ శివారులోని అడవి ప్రాంతంలో డబ్బులు పెట్టి చిత్తు బొత్తు ఆడుతున్నారని పక్క సమాచారం మేరకు జూదం ఆడుతున్న స్థావరం పై పోలీస్ బృందంతో వెళ్లి మెరుపు దాడి చేశారు.చిత్తు బొత్తు ఆడుతున్న స్థావరం పై నలుగురిని అదుపులోకి తీసుకొని 7700 రూపాయల నగదు,ఆరు ద్విచక్ర వాహనాలు, ఐదు సెల్ ఫోన్లు,స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినామని ఎస్సై పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేకాట, చిత్తు బొత్తు ఆడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.దాడిలో పాల్గొన్న పోలీసులు రాజు,కిరణ్,రమేష్ పాల్గొన్నారు.

# డీఎస్సీలో మెరిసి ఉపాధ్యాయ నియామక పత్రం అందుకున్న అక్కతమ్ముడు

**లింగంపేట్, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్**

మొన్న విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో జిల్లాలో మెరిసిన లింగంపేట్ గ్రామానికి చెందిన నాతి కౌశిక్ గౌడ్,నాతి మానస లకు బుధవారం హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో జిల్లా అధికారుల చేతుల మీదుగా ఉపాధ్యాయ నియామక పత్రాలు అందుకున్నారు.రెక్క ఆడితే డొక్కాడని కుటుంబం నాతి సుదర్శన్ గౌడ్, సంగమణిలది వీరికి జన్మించిన కుమార్తె నాతి మానస,సెకండరీ గ్రేడ్ టీచర్ ఎస్జిటి తెలుగు కామారెడ్డి జిల్లాలో 4 వ ర్యాంక్ సాధించగా, కుమారుడు నాతి కౌశిక్ గౌడ్ జిల్లాలో 102 వ సాధించారు.వీరు చిన్నప్పటి నుంచి చదువులో ముందుండేవారిని గ్రామస్తులు పేర్కొన్నారు.వీరిని గ్రామస్తులతోపాటు పలువురు అభినందించారు.



# ద్విచక్ర వాహనం దొంగతనం చేసెందుకు ప్రయత్నించిన యువకుడిపై కేసు నమోదు

**నాగిరెడ్డిపేట్, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్ :** తన ఇంటి బయట పెట్టిన ద్విచక్ర వాహనాన్ని దొంగిలించేందుకు ప్రయత్నినించిన యువకుడిని గ్రామస్తులు పట్టుకొని పోలీసులకు అప్పగించిన సం ఘటన మండలంలోని పోచారం గ్రామంలో బుదవారం చోటుచేసుకుంది, స్థానిక ఏఎస్ఐ ఉమేష్ తెలిపిన విరాల ప్రకారం, నాగిరెడ్డి పేట్ మండలం లోని పోచారం గ్రామానికి చెందిన లక్ష్మణ్ గౌడ్ తన ద్విచక్రవాహనాన్ని ఇంటి ముందు పెట్టగా, మండలంలోని మాల్తుమ్మెద గ్రామానికి చెందిన జి. కుమార్ అనే యువకుడు బుధవారం ఉదయం ద్విచక్ర వాహనం ను దొంగలించెందుకు ప్రయత్నించినట్టు తెలిపారు. దీనిని గమనించిన కుటుంబ యజమాని, గ్రామస్తులు కుమార్ ను పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించినట్టు అయన తెలిపారు, ద్విచక్ర వాహనం ను దొంగిలించెందుకు ప్రయత్నించిన జి. కుమార్ పై కేసు నమోదు చేసినట్టు,కేసును దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్ఐ ఉమేష్ తెలిపారు.మండలంలో బైకు దొంగతనాల విషయంలో పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి బైక్ దొంగలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఎడపల్లి మండల గోసంగి సంఘం

# భవన నిర్మాణానికి భూమి పూజ

**ఎడపల్లి అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్**

ఎడపల్లి గోసంగి కుల సంఘం ఆధ్వర్యంలో నేడు భూమి పూజ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎడపల్లి మాజీ సర్పంచ్ ఎల్లయ్య యాదవ్, తాజా మాజీ సర్పంచ్ ఆకుల మాధవి శ్రీనివాస్, ఎంపిటిసి షేక్ జావీద్ బాబా,,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బంజ కామప్ప,రాజు గుప్తా,గోసంగి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాజేష్ పాల్గొని భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా గోసంగి కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాజేష్ మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చే సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని, ఈ సందర్భంగా స్థానిక నాయకులకు అయన విజ్ఞప్తి



చేశారు. ఈ కార్యక్రమంలో గోసంగి నాయకులు చిత్తరి సాయిలు, సదుల వీరేశం, నిరగొండ రాజేష్, నిరగొండ శ్రీనివాస్, సదుల రాములు, సదుల గంగాధర్, చిత్తరి చిన్న సాయిలు,నిరగొండ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు స్టేట్ అసోసియేట్

# అధ్యక్షులుగా జాదవ్ శంకర్

**ఎడపల్లి, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్**



ఎడపల్లి మండలానికి చెందిన జాదవ్ శంకర్ పి ఆర్ టి యు రాష్ట్ర కౌన్సిల్ లో పి ఆర్ టి యు (ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్) స్టేట్ అసోసియేట్ అధ్యక్షులు గా ఎంపికైన సందర్భంగా బుధవారం ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ నాయుడు ఆద్వర్యంలో సన్మానించడం జరిగింది..ఈ సందర్భంగా శంకర్ నాయుడు మాట్లాడుతూ టీచర్ గా ఉద్యోగం చేస్తూ,,ఉపాద్యాయుల కొరకు, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ముందుకెళ్లాలని , మా ఏడపల్లి పూర్వ గ్రామ పౌరుడిగా స్టేట్ అసోసియేట్ అధ్యక్షులు గా ఎంపిక అవ్వడం చాలా గర్వకారణం,భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటూ జాదవ్ శంకర్ కి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు డల్లా సురేష్ మాదిగ మరియు దుబ్బ తాండ గ్రామ యువత పాల్గొనడం జరిగింది.

# గర్భిణీ బాలింతలకు ఆహారం, ఆరోగ్యం పై అవగాహన

**ఎడపల్లి, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్**



కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను మరచిపోయిందని, ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రం లోని స్థానిక రైతు వేదికలో 28 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు, ఆరు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్దిదారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన తులం బంగారం హామీ ఏమైందని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శివప్రసాద్, ఇంచార్జ్ ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిగారి రమేష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పరి రమేష్, పార్టీ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు

# సోయా కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కోటగిరి, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్**



కోటగిరి పోతంగల్ ఉమ్మడి మండలాలలోని పోతంగల్ సహకార సంఘం ఆధ్వర్యంలో హెగ్డోలి గ్రామంలో ప్రభుత్వ సోయ కొనుగోలు కేంద్రం ప్రారంబించారు కొనుగోలు కేంద్రం ప్రారంబోత్సవానికి ముఖ్య అతిదిగా రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు చేతుల మీదుగా ప్రారభించడం జరిగింది ఈ సందర్భంగా కాసుల బాలరాజు మాట్లాడుతూ సోయ పండించిన రైతులు తమ పంటలను దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో వద్ద తెచ్చుకొని అమ్ముకోవాలని తెలిపినారు, సోయా ఒక క్వింటాకు మద్దతు ధర 4892 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని రైతులకు తెలిపినారు, అలాగే సోయా పంటలు అరబెట్టే రైతులకు టార్పాలి పట్టాలను అందించాలని, విను వెంటనే రైతుల సోయాలను కాటలు పెట్టాలని అధికారులకు ఆదేశించినారు , ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శాంతిశ్వర్ పటేల్, కోటగిరి ఏఎంసీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు, ఏవో శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి పుప్పాల శంకర్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఎంపీ ఓ చందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పావని, శ్రీకాంత్ ఖలీద్, ఉమ్మడి మండలాలలోని మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, రైతన్నలు, తదితరులు పాల్గొన్నారు.